ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
12-09-2024
గురువారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 12 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
జయభేరి

## ఎలక్ట్రానిక్ సెక్టార్‌లో దూసుకుపోతోన్న భారత్

- సెమీకండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించేందుకు చర్యలు
- ఈ దశాబ్దం చివరి నాటికి 500 బిలియన్ డాలర్లు చేరుకోవడమే ప్రభుత్వ లక్ష్యం
- ఈ రంగం నుంచి ఏకంగా దాదాపు 60 లక్షల ఉద్యోగాలు.. ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



3 లో

**జయభేరి, గ్రేటర్ నోయిడా, సెప్టెంబర్ 11:**

ఎలక్ట్రానిక్ సెక్టార్‌లో భారత్ దూసుకుపోతోందన్నారు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. దేశీయంగా పెద్దసంఖ్యలో చిప్స్ తయారీపై భారత్ ప్రస్తుతం దృష్టిసారించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సెమీ కండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నదని చెప్పారు. గ్రేటర్ నోయిడాలో బుధవారం ఇండియా ఎక్స్పో మార్ట్‌లో సెమీకాన్ ఇండియా 2024 ప్రారంభ కార్యక్రమంలో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెమీ కండక్టర్ల ఉత్పత్తి కోసం పలు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భారత్‌లో మరిన్ని చిప్‌లు తయారు కావాలన్నారు.ఎలక్ట్రానిక్ సెక్టార్‌లో ప్రస్తుతం భారత్ 150 బిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుందని.. ఈ దశాబ్దం చివరి నాటికి 500 బిలియన్ డాలర్లు చేరుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీని కారణంగా

## మరో 20 సీట్లు వచ్చిఉంటే...

- ఈ కాషాయ నేతలంతా జైల్లో మగ్గేవారు
- అనంతనాగ్‌లో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే


3 లో

**జయభేరి, న్యూ డిల్లీ సెప్టెంబర్ 11:**

జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. అనంత్‌నాగ్‌లో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే బుధవారం ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఇవాళ దేశంలో మైనారిటీ ప్రభుత్వం కొలువుతీరిందని, అంతకుముందు బీజేపీ 400కుపైగా స్థానాలు గెలుచుకుంటామని ప్రగల్బాలు పలికిందని, మీ 400 సీట్లు ఎక్కడున్నాయని ఎద్దేవా చేశారు.400పైగా సీట్లు సాధిస్తామని డప్పు కొట్టుకున్న కాషాయ పార్టీకి అతికష్టం

## సెప్టెంబర్ 25 వరకు జైలే..


3 లో

**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మరోసారి షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని మరోసారి పొడిగించింది. ఢిల్లీ కోర్టు బుధవారం ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని సెప్టెంబర్ 25 వరకు పొడిగించింది. అదే సమయంలో ఎక్సైజ్ పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత దుర్గేష్ పాఠక్‌కు ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల పూచీకత్తుపై ఆప్ నేతకు బెయిల్ మంజూరైంది.తీహార్ జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఇతర నిర్బంధంలో ఉన్న వారిని కోర్టు ముందు హాజరుపరిచారు. విచారణ సందర్భంగా సీఎం కేజ్రీవాల్ బెయిల్‌ను సెప్టెంబర్ 25


2 లో

# 9 నెలల్లో 76 వేల కోట్ల అప్పు

తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీనే అధికారం చేపట్టగా..మూడోసారి కాంగ్రెస్ సర్కార్ అధికారం రుచిచూసింది. అయితే.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు, సంచలన ఆరోపణలు చేస్తూనే ఉంది. అందులో ముఖ్యంగా అప్పుల విషయంలో.. నిత్యం విమర్శిస్తూనే ఉంది. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను.. అప్పుల కుప్పగా మార్చేశారని దుయ్యబడుతూనే ఉంది. రాష్ట్రంలో చేపట్టిన ప్రతి పనిలో అవినీతి చేసిందని.. లక్షల కోట్లు అప్పు చేసి ప్రజలపై తీవ్ర భారం వేసిందంటూ విమర్శలు చేస్తోంది.

# నాలుగు నెలల్లో 43 వేల కోట్లు అప్పు


2 లో

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వాలు మారుతున్నా అప్పులు మాత్రం తగ్గడం లేదు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు మయం చేసిందని గతంలో విపక్షంగా ఉన్న టీడీపీ విమర్శించింది. వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని ఆరోపించింది. ఇక తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని.. ఆ సంపదతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని టీడీపీ పదే పదే చెప్తూ వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఇదే మాట ఎన్నికల సమయంలో అనేకసార్లు చెప్పారు.


2 లో

## కేంద్ర బృందంలో సీఎస్ శాంతి కుమారి భేటీ

**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 11 :**

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం నేడు రాష్ట్ర పర్యటనకు వచ్చింది. ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు.

కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక

...మిగతాది 2 లో

## జంపు జిలానీలపై చర్య తీసుకోవాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు


2 లో

**జయభేరి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద ,పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లటాడారు. దానం నాగేందర్ తో పాటు కడియం శ్రీహరి,తెల్లం వెంకట్రావుపై నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలని హై కోర్టు చెప్పింది. చర్యలు ప్రారంభించాలని అసెంబ్లీ సెక్రటరీకి హై కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. కాలయాపన


2 లో

## అయోధ్య మందిరం నుంచి 400 కోట్ల జీఎస్టీ

**జయభేరి, లక్నో, సెప్టెంబర్ 11:**

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం భారతదేశంలోని ప్రధాన పర్యాటక ప్రాంతంతో పాటు మతపరమైన నగరంలో చేరింది. రామ మందిరం కట్టినప్పటి నుంచి ఇక్కడికి వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతోంది. రామ మందిరాన్ని చూసేందుకు దేశ, విదేశాల నుంచి ప్రజలు వస్తున్నారు. ఆలయంలో నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం తర్వాత, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ ఇప్పుడు రామ

## గంజాయిపై ఉక్కు పాదం

- సీఎం రేవంత్ రెడ్డి


3 లో

**జయభేరి, హైదరాబాద్:**

యువత ప్రాణత్యాగాలతో తెలంగాణ సాధించుకున్నాం. తెలంగాణ వచ్చినా గత తొమ్మిదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. బుధవారం జరిగిన పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజల మద్దతుతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణలో నిరుద్యోగ యువకులు

▶▶ మొదటిపేజీ తరువాయి

## 9 నెలల్లో 76 వేల కోట్ల అప్పు

కేసీఆర్ సర్కార్ చేసిన అడ్డగోలు అప్పులకు.. రాష్ట్రంలో వచ్చే ఆదాయం వడ్డీ కట్టేందుకే సరిపోతుదంటూ సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు విమర్శలు చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల్లో చేసిన అప్పుల చిట్టా పద్దుపై సోషల్ మీడియాలో పోస్టులు తెగ వైరల్ అవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి పదే పదే ప్రస్తావించే సీఎం రేవంత్ రెడ్డి.. 9 నెలల్లోనే.. ఏకంగా 75,995 వేల కోట్ల అప్పు చేసినట్టుగా బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. నెలలు, తేదీలతో సహా ఎప్పుడెప్పుడు ఎంతెంత అప్పు తీసుకున్నారనేది సోషల్ మీడియాలో క్లియర్‌గా పోస్టుల రూపంలో పేర్కొంటున్నారు.ఇప్పటికే.. జులైలో జులైలో రూ.7000 కోట్లు, ఆగస్టులో రూ.6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేయగా.. సెప్టెంబర్ 3వ తేదీన 1000 కోట్లు అప్పు తీసుకుంది. కాగా.. ఈరోజు (సెప్టెంబర్ 10న) మరో 1500 కోట్లు అప్పు చేయనున్నట్టు వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే.. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు రేవంత్ సర్కార్ మొత్తం రూ.75,995 కోట్లు అప్పు చేసినట్టు చెప్తున్నారు. అందులో కేవలం బాండ్లు తాకట్టు పెట్టే రూ.46,118 కోట్లు అప్పు చేసినట్టుగా పేర్కొంటున్నారు. ఇక మిగతా రూ.29,877 కోట్లు వివిధ కార్పొరేషన్ల నుంచి అప్పు తీసుకున్నట్టు చెప్తున్నారు. అయితే.. ఇప్పుడు తాజాగా తీసుకొనున్న 1500 కోట్లు కూడా బాండ్ల వేలం ద్వారానే ఆర్బీఐ నుంచి తీసుకోనుందని పోస్టులు పెడుతున్నారు.డిసెంబర్ 07 కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగా.. డిసెంబర్ 12వ తేదీ నుంచి రేవంత్ ప్రభుత్వ అప్పులు చేయటం మొదలు పెట్టిందంటూ పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ శ్రేణులు.. అప్పటి నుంచి ఈరోజు వరకు రేవంత్ సర్కార్ చేసిన అప్పుల చిట్టా పద్దును సోషల్ మీడియాలో పెడుతున్నారు. మరి ఈ చిట్టా పద్దులో ఎంత వరకు నిజముందనేది తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలే చెప్పాలి మరి..!

## నాలుగు నెలల్లో 43 వేల కోట్లు అప్పు

ఇక 2024 ఎన్నికల్లో ఏపీలో టీడీపీ కూటమి గ్రాండ్ విక్టరీ కొట్టింది. మునుపెన్నడూ లేని రీతిలో కూటమి ఏకంగా 164 స్థానాల్లో విజయం సాధించింది. వైసీపీ 151 నుంచి 11 సీట్లకు పరిమితమైంది.అయితే ఇప్పుడీ అప్పుల ప్రస్తావన ఎందుకంటే నాలుగు నెలల కాలంలో ఏపీ అప్పులు 43 వేల కోట్లు పెరిగాయి. ప్రధాన గణాంకాధికారి కార్యాలయం విడుదల చేసిన నివేదికలో ఈ విషయం వెల్లడైంది. ఏప్రిల్ నుంచి జులై వరకూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.43,058 కోట్లు అప్పులు చేసిందని నివేదికలో వెల్లడించారు. ఈ నాలుగు నెలల కాలంలో ఏపీ ద్రవ్యలోటు, ఆదాయ లోటు కూడా గణనీయంగా పెరిగింది. ఈ నాలుగు నెలల కాలంలో పన్నులు, పన్నేతర మార్గాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖజానాకు రూ.44,822 కోట్లు చేరాయి. వీటిలో కేంద్రం ఇచ్చిన గ్రాంట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్రవాటా, జీఎస్టీ వంటివి కలిపి 41 వేల కోట్ల వరకూ ఉంది. ఈ నాలుగు నెలల్లో ప్రభుత్వానికి రూ.44,822 కోట్ల ఆదాయం వస్తే.. ఖర్చులు మాత్రం రూ.87282 కోట్లు ఉన్నాయి.అయితే 44 వేల కోట్లు రాష్ట్ర అవసరాలకు సరిపోకపోవటంతో మరో రూ.43,058 కోట్లను ప్రభుత్వం రుణాల ద్వారా సమకుర్చుకున్నారు. అంటే నెలకు దాదాపుగా 11 వేల కోట్ల చొప్పున అప్పులు చేశారు.ఈ నేపథ్యంలో సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలు, శ్రేణులు ఆరోపిస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని షేర్ చేస్తున్నాయి.అయితే ఈ అప్పుల లెక్కలు ఏప్రిల్ నుంచి జులై వరకూ ఉన్నవి కాగా.. జూన్‌లో ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రెండు నెలల కాలాన్నే టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనగా గుర్తించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వైసీపీ విమర్శలకు టీడీపీ శ్రేణులు కూడా ఇదే రీతిలో కౌంటర్లు ఇస్తున్నాయి. ఆ 43 వేలకోట్ల అప్పుల్లో ఏప్రిల్ ,మే నెలల్లో చేసినవే రూ.27000 కోట్లు ఉన్నాయని.. అవి కనిపించడం లేదా అంటూ కౌంటర్లు ఇస్తున్నారు.ఇక అధికారంలోకి వచ్చాక టీడీపీ కూటమి ప్రభుత్వం పింఛన్ల పెంపు పథకాన్ని మాత్రమే అమలు చేసింది. ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ వంటివి అమలు చేసినప్పటికీ.. ఆర్థికపరమైన పథకాల కిందకు రావు. ఇక పింఛన్ల విషయంలోనూ జూన్ నెలలో ఏడు వేల చొప్పున పింఛన్ పంపిణీ చేశారు. దీంతో భారీగా డబ్బులు కావాల్సి వచ్చింది.ఈ నేపథ్యంలో ఒక్క పథకం అమలు చేస్తేనే పరిస్థితి ఇలా ఉంటే.. టీడీపీ కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్ని పథకాలు అమలు చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమిటనే ఆందోళనలు కూడా తలెత్తుతున్నాయి.

## కేంద్ర బృందంలో సీఎస్ భేటీ

చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియజేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో NDMA మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్‌ల సమస్యను కూడా సీఎస్ ప్రస్తావించారు. ఈ సవాళ్లు ఎదుర్కోవడంలో కేంద్రం సహకారాన్ని కోరారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు కూలిన సంఘటనలను, పర్యావరణ విపత్తు సమస్యను కూడా సి.ఎస్ ప్రస్తావించారు. ఈ పర్యావరణ విపత్తుకు మూలకారణాన్ని తెలుసుకోవడానికి సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర బృందం సి.ఎస్ కు సూచించింది. విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ వరదల కారణంగా సంభవించిన నష్టాలను, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని కేంద్ర బృందానికి వివరించారు. వరద నష్టం ప్రాథమిక అంచనాలు రూ.5,438 కోట్లుగా ఉన్నాయని, పూర్తిస్థాయి అంచనా ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని ఆయన తెలియజేశారు. వ్యవసాయం, రోడ్లు, భవనాలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, ఇంధనం, పశుసంవర్ధక, అటవీ శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందాలకు జరిగిన నష్టాన్ని వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది. ఆయా జిల్లాల్లో వర్షాల వల్ల జరిగిన అపార నష్టాన్ని వారికి ఈ ప్రదర్శనలో వివరించారు. వరద ప్రభావిత జిల్లాలైన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో కేంద్ర బృందాలు పర్యటించి వరదల్లో చిక్కుకున్న వారితో సంభాషించడంతోపాటు జిల్లా యంత్రాంగంతోనూ చర్చలు జరుపుతాయి.

## ... 400 కోట్ల జీఎస్టీ

మందిరానికి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనుల ద్వారా జీఎస్‌టీ మొత్తం రూ.400 కోట్లు వస్తుందని చెప్పారు. ఇది ఒక అంచనా అయినప్పటికీ పనులు పూర్తయిన తర్వాతే అసలు పన్ను ఎంతన్నది తేలనుంది.అయితే ఈ ఆలయ నిర్మాణాలకు సంబంధించిన ఆసక్తికర వివరాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తాజాగా వెల్లడించారు. మహర్షి వాల్మీకి, శబరి, తులసీదాస్ ఆలయాలతో సహా 70 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 18 ఆలయాలు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వానికి 100శాతం పన్ను చెల్లిస్తామని- - - ఒక్క రూపాయి కూడా బకాయి పెట్టబోమని ఆయన స్పష్టం చేశారు. అయోధ్యలో చేపడుతున్న ఆలయాల ద్వారా ప్రభుత్వానికి రూ.400 కోట్ల వరకు GST వసూలయ్యే అవకాశం ఉందని అంచనా వేసారు. పనులు పూర్తయిన తర్వాత ఖచ్చితమైన పన్ను మొత్తం తెలుస్తుందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ వెల్లడించారు.సంఘం సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆలయానికి రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది ఉండదు. గుడి నిర్మాణం విషయంలో జరిగిన ఉద్యమంలో చాలా మంది ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ ఉద్యమం వెయ్యి సంవత్సరాల క్రితం జరిగిన స్వాతంత్ర్య పోరాటం కంటే తక్కువేం కాదన్నారు. ఆలయ ప్రాంగణంలో శివాలయాన్ని కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ జిల్లాలో ఉన్న బకవా గ్రామం అద్భుతమైన శివలింగ నిర్మాణానికి ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివలింగ నిర్మాణానికి దేశ, విదేశాల నుంచి ఆర్డర్లు వస్తాయి. రామమందిర ప్రాంగణంలో ప్రతిష్టించే శివలింగం కూడా ఇక్కడే రూపుదిద్దుకుంటోందని చంపత్ రాయ్ వెల్లడించారు.

# మహిళల.. హక్కులు..! ప్రభుత్వాల చట్టాలు...

✍ జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 11:



యావత్ దేశాన్నీ కుదిపేసిన 'కోల్‌కతా జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన' నేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం 'అపరాజిత' బిల్లును తీసుకొచ్చింది. మహిళలు - పిల్లలపై లైంగిక నేరాలు, వేగవంతమైన విచారణ, దోషులకు కఠిన శిక్షలు విధించడమే లక్ష్యంగా.. బెంగాల్ అసెంబ్లీలో ఈ బిల్లు ఆమోదం పొందింది. అప్పుడెప్పుడో 2012లో జరిగిన 'ఢిల్లీ హత్యాచార ఘటన' సందర్భంగా 'నిర్భయ' చట్టం అమల్లోకి వచ్చింది. ఇప్పుడు బెంగాల్ ప్రభుత్వం 'అపరాజిత' బిల్లును ఆమోదించింది. ఈ క్రమంలో ఎన్నో ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. అసలు.. మహిళలు - చిన్నారులపై వేధింపులు, వారి రక్షణ కోసం జాతీయ, రాష్ట్ర స్థాయుల్లో ఎలాంటి చట్టాలు అమలులో ఉన్నాయి? వాటిలో ముఖ్యమైనవి ఏవి? మహిళలను రక్షించడానికి జాతీయ, రాష్ట్ర స్థాయుల్లో అనేక చట్టాలు రూపొందాయి. అయితే, ఆయా చట్టాలపై సరైన అవగాహన లేకపోవడంతో బాధితులు వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో భారతదేశంలోని ప్రతి మహిళా తెలుసుకోవాల్సిన ఏడు ముఖ్యమైన చట్టపరమైన హక్కుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

**1 గృహహింసకు వ్యతిరేకంగా..**

గృహహింస నిరోధక చట్టం - 2005.. మహిళలను ఇంట్లో ఎదురయ్యే హింస నుంచి రక్షిస్తుంది. గృహిణిపై చేయి చేసుకోవడమే కాదు.. ఆమెను మాటల ద్వారా, ఆర్థికంగా, భావోద్వేగాలపరంగా, లైంగికంగా వేధించినా.. 498 సెక్షన్ ప్రకారం దోషులను కఠినంగా శిక్షించవచ్చు.

**2 పనికి తగ్గ జీతం**

సమాన పనికి సమాన వేతనం పొందడం మహిళల హక్కు. మహిళా కూలీలు మొదలుకొని.. ఉన్నతోద్యోగాలు చేసే మహిళల కోసం 'సమాన వేతన చట్టం' అమలులో ఉన్నది. పనిచేసే మహిళలు.. వారి సహోద్యోగులతో సమానమైన వేతనాన్ని ఈ చట్టం ద్వారా డిమాండ్ చేయొచ్చు. కూలీలు, ఉద్యోగినులకు వేతనాలు, ఇతర అలవెన్సుల విషయంలో లింగ వివక్ష చూపడం నేరం కూడా!

**3 పని ప్రదేశాల్లో రక్షణ**

పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేకమైన చట్టం ఉన్నది. ఈ చట్టం ప్రకారం.. పనిలో లైంగిక వేధింపులకు గురైతే.. ఉన్నతాధికారులకు నివేదించే హక్కు మహిళలకు ఉంది. ఈ చట్టం ప్రకారం.. పనిలో లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించడానికి, వాటిపై విచారణ చేపట్టడానికి సంస్థలు అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటుచేయాలి. పది లేదా అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులు ఉన్న ప్రతి కంపెనీ.. ఈ కమిటీని ఏర్పాటు చేసుకోవాల్సిందే! ఎవరైనా మహిళా ఉద్యోగి వేధింపులకు గురైతే.. సదరు బాధితురాలు ఈ అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయవచ్చు.

**4 రాత్రిపూట అరెస్టు వద్దు**

సూర్యాస్తమయం తర్వాత, సూర్యోదయానికి ముందు.. మహిళలను అరెస్టు చేయకూడదు. ఏవైనా తప్పనిసరి పరిస్థితులు ఎదురైతే.. ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఆదేశంతో మాత్రమే రాత్రి సమయంలో మహిళలను అరెస్టు చేయడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, మహిళా ఖైదీని ప్రశ్నించే సమయంలో మహిళా కానిస్టేబుల్‌తోపాటు మహిళకు చెందిన కుటుంబసభ్యులు లేదా స్నేహితులు కూడా ఆమె పక్కన ఉండొచ్చు.

**5 అజ్ఞాతం.. మీ హక్కు**

లైంగిక వేధింపులకు గురైన మహిళలకు.. 'గోప్యత హక్కు' ఉంటుంది. దీని ప్రకారం.. బాధితురాలి పేరు, ఇతర వివరాలను బయటికి వెల్లడించకూడదు. మేజిస్ట్రేట్ ఎదుట ఒంటరిగా లేదా మహిళా పోలీసు అధికారి సమక్షంలో తన వాంగ్మూలాన్ని నమోదు చేసుకునే హక్కు బాధితురాలికి ఉంటుంది.

**6 ఉచిత న్యాయ సేవ**

లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్.. అత్యాచార బాధితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుంది. మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు న్యాయ సహాయం పొందడానికి ఈ చట్టం హామీ ఇస్తుంది.

**7 గౌరవానికి భంగం వద్దు!**

లైంగిక వేధింపుల బాధితురాలికి.. తన గౌరవానికి భంగం కలగకుండా చూసుకొనే హక్కు ఉంటుంది. దీని ప్రకారం.. ఏదైనా వైద్య పరీక్షలు అవసరమైతే కేవలం మహిళా వైద్యురాలి ద్వారానే పరీక్షలు నిర్వహించాలి. ఇతరుల సమక్షంలో ఏ విధమైన శారీరక/మానసిక పరీక్షలు నిర్వహించడం చట్టవిరుద్ధం.

## ... చర్య తీసుకోవాలి

చేయకుండా చర్యలు ప్రారంభించాలని అసెంబ్లీ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చామని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా టైం పాస్ చేసే విధంగా శ్రీధర్ బాబు మాట్లాడారు. అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలి అంటే ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి. మిగతా ఏడుగురు ఎమ్మెల్యేలపై పిటీషన్ స్పీకర్ కార్యాలయంలో పెండింగ్ లో ఉంది. అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై మాకు గౌరవం ఉంది. శ్రీధర్ బాబు తన గౌరవాన్ని తగ్గించుకునే విధంగా మాట్లాడుతున్నారు. శ్రీధర్ బాబు మాటలు మాకు ఆశ్చర్యాన్ని కలిగించాయి. సుప్రీంకోర్టు బెంచ్ ఎమ్మెల్యేల అనర్హతపై కాలయాపన వద్దని గతంలో తీర్పు ఇచ్చిందని గుర్తు చేసారు. హై కోర్టు తీర్పును శ్రీధర్ బాబు వక్రీకరిస్తున్నారు. హై కోర్టు తీర్పును శ్రీధర్ బాబు అగౌరవ పరిచారు.

ఎవరు పార్టీలోకి వచ్చినా చేర్చుకుంటామని శ్రీధర్ బాబు అంటున్నారు. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని దేశం మొత్తం రాహుల్ గాంధీ చెప్తున్నారు. పీఏసీ విషయంలో ఏ నిబంధనలు పాటించారో శ్రీధర్ బాబు చెప్పాలి. పీఏసీకి 14 మంది నామినేషన్ వేస్తే ఎన్నికలు జరిగాలి. కానీ పీఏసీకి దొంగచాటుగా అరికేపూడి గాంధీతో నామినేషన్ వేయించారు. మా పార్టీకి పీఏసీకి ముగ్గురు నామినేషన్ వేశారని అన్నారు. నాలుగో పేరు మా పార్టీ తరపున ఎవరు ఇచ్చారో చెప్పాలి. హరీష్ రావు వేసిన నామినేషన్ ఏమైందో చెప్పాలి. అరికేపూడి గాంధీ ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాలి. హై కోర్టు తీర్పు తర్వాత బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు ఒక్కో రకంగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి మోసం చేశారు. ...తడి బట్టతో రేవంత్ రెడ్డి వారి గొంతు కోశారు. .గ్యారంటీల పై ప్రజలను మోసం చేసినట్టే రేవంత్ రెడ్డి పార్టీ మారిన ఎమ్మెల్యేలను మోసం చేశారు. పిరాయించిన వారు తిరిగి బీ ఆర్ ఎస్ లో చేరడానికి సిద్ధమైతే రేవంత్ రెడ్డి పోచారం ఇంట్లో హడావుడి గా విందు సమావేశం ఏర్పాటు చేశారు. .ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీలో చేర్చుకున్నారని అన్నారు. ముందు కాంగ్రెస్ లో చేరిన వారికే పదవులు అంటూ ఊరించారు. పది మంది ఎమ్మెల్యేల భవిష్యత్ కు రాజకీయ సమాధి కట్టారు. హై కోర్టు తీర్పు తర్వాత పిరాయించిన ఎమ్మెల్యేలు ఆగమాగం అవుతున్నారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం తథ్యం. పది ఎమ్మెల్యేల పరిస్థితి అయోమయంగా ఉంది ముందు నుయ్యి వెనక గొయ్యి అన్నట్టు వారి పరిస్థితి తయారైంది. ఎమ్మెల్యేలు వెనక్కి వస్తామని అంటే డిస్ క్వాలిఫై చేయిస్తానని రేవంత్ రెడ్డి భయపెట్టారు. అసెంబ్లీ సెక్రటరీకి ఇచ్చిన పిటీషన్ పై స్పీకర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్టాడుతూ ఎన్నికలు వస్తాయని తెలిసి పార్టీ మారిన ఎమ్మెల్యేలు గజగజ వణుకుతున్నారు. పూటకో పార్టీ మారే దానం నాగేందర్ బిచ్చగాడు. దానం నాగేందర్ చీటర్. దా నాగేందర్ శాశ్వతంగా మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోతాడు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సిగ్గు,శరం లేదా...? రాజీనామా చేయండని అన్నారు. కడియం శ్రీహరి పచ్చి మోసగాడు. పొద్దున కేసీఆర్ దగ్గర బ్యాగులు తీసుకుని వెళ్లి సాయంత్రం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. కడియం శ్రీహరి స్టేషన్ ఘన్ పూర్ లో డిపాజిట్ తెచ్చుకోవాలి. అరికేపూడి గాంధీ నేను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదు అంటున్నారు. నేను దేవుడు కండువా కప్పుకున్నానని అంటున్నారు. .కాంగ్రెస్ లో చేరానని గాంధి యే స్వయంగా మీడియా కు చెప్పి ఇపుడు మాట మారుస్తున్నారు. పార్టీ మారిన వారు హై కోర్టు తీర్పు తర్వాత గజగజ వణుకుతున్నారు. స్పీకర్ నిర్ణయం దాకా ఆగకుండా పిరాయించిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఉపఎన్నికలను ఎదుర్కోవాలి. ఎపుడు ఎన్నికలు వచ్చిన ఆ పది సీట్లు బీ ఆర్ ఎస్సే గెలుస్తుంది. రికేపూడి గాంధీ నకిలీ గాంధీ. గత పదేళ్లల్లో సింగిల్ గా ఏ ఎమ్మెల్యేకు కండువా కప్పలేదు. .కేసీఆర్ విడిగా కాంగ్రెస్ ఎమ్మెల్యేను చేర్చుకున్నారని నిరూపిస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా నని అన్నారు. కేసీఆర్ హయంలో బీ ఆర్ ఎస్ ఎల్పీ లో సీఎల్పీ విలీనం జరిగింది. వై ఎస్ హయం లో ఫిరాయింపులను ప్రారంభించింది కాగ్రెస్ పార్టీ. ఫిరాయింపుల చట్టం తీసుకువస్తామని చెప్పింది రాహుల్ గాంధీ. .అరికేపూడి గాంధీ మా పార్టీ సభ్యుడు అయితే తెలంగాణ భవన్ కు రావాలని అన్నారు.



# బెజవాడలో సాధారణ పరిస్థితులు

✍ జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 11:

ఎప్పుడూ పడని వర్షపాతం... ఎన్నడూ చూడని వరుణ బీభత్సంతో వరదవాడగా మారిన విజయవాడ... దాదాపుగా సాధారణ స్థితికొచ్చింది. మొన్నటివరకు కనపడని రోడ్లు, భవనాలు...ఇప్పుడు శుభ్రంగా మెరుస్తున్నాయి. మోటార్ సైకిళ్లు రయ్యిన తిరుగుతున్నాయి. మనుషులు సైతం ఎలాంటి భయం లేకుండా బయటకొచ్చే పరిస్థితులొచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంధ సేవకులు... ఇలా ఎందరో 10 రోజులు పాటు సమయం చూసుకోకుండా పనిచేశారు. బెజవాడను యథాస్థితికి తెచ్చేందుకు మూడు షిఫ్టుల్లో కష్టపడ్డారు. ఫలితంగా బెజవాడ ఊపిరి పీల్చుకుంటోంది. సీఎం చంద్రబాబు నాయుడు సైతం వరదపై అలుపెరగని పోరాటం చేశారు. 10 రోజలపాటు విజయవాడ కలెక్టరేట్‌లోనే బస చేశారు. ప్రతిరోజూ వరద ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలతో మమేకయ్యారు.. వారిలో భరోసా నింపారు.ముమ్మర సహాయక చర్యలతో.. 90 శాతం నగరం యాథాస్థితికొచ్చింది. విద్యుత్ పునరుద్ధరణ పనులు 95 శాతం పూర్తయ్యాయి. బుడమేరు ముంపు ప్రాంతాల్లో ఇప్పటిదాగా 30వేల 545 ఇళ్లు, దుకాణాలను శుభ్రం చేశారు. 66 వార్డు సచివాలయాల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ వంద శాతం పూర్తవగా... ముంపు ప్రాంతాల్లోని 90 శాతం ప్రధాన రహదారుల్ని పునరుద్ధరించి వినియోగంలోనికి తెచ్చారు. 421 కిలోమీటర్ల మేర డ్రైన్లలో చెత్త తొలగించారు. లోతట్టు ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్లు, సెల్లార్‌లోని నీటిని మోటార్లతో వెళ్లగొట్టి నగరాన్ని నార్మల్ సిచ్యువేషన్‌కి తీసుకొచ్చారు. దీంతో ప్రతి కష్టపడిన ప్రతిఒక్కరిని అభినందించారు సీఎం చంద్రబాబు.విజయవాడ కోలుకోవడంతో.. కాకినాడ జిల్లాపై ఫోకస్ పెట్టారు చంద్రబాబు. ఎగువన కురుస్తున్న వర్షాలతో ఏలేరు ప్రాజెక్టు విజృంభిస్తుండటంతో...పదుల సంఖ్యలో గ్రామాలు మునిగాయి. పలుచోట్ల కాల్వలకు గండ్లు పడటంతో...వందలాది ఎకరాలు నీట మునిగాయి. 10 సంఖ్యలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినా... వాటిని వరద ముట్టుముట్టింది. దీంతో ఆ ప్రాంతాల్లో పర్యటించేందుకు రెడీ అయ్యారు చంద్రబాబు. మొత్తంగా... వరదల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు చంద్రబాబు.. వరదల నుంచి కోలుకున్న తర్వాత భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగా ఉండబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది.

**ఆర్మీకి మించి రామనాయుడు**

విజయవాడను ముంచెత్తిన వరదలకు కారణం బుడమేరుకు గండ్లు పడటం. అవి చిన్న చిన్న గండ్లు కాదు. ప్రవాహం ఉన్నప్పుడు వాటిని పూడ్చాలంటే..అసాధ్యం. అది పూడ్చకపోతే విజయవాడకు ముంపు ఆగదు. అందుకే .. బుడమేరుకు పడిన మూడు గండ్లను పూడ్చడానికి ప్రభుత్వ యంత్రాంగం చేయని ప్రయత్నం లేదు. మొదటి రెండు గండ్లను సులువుగానే పూర్తి చేసినప్పుడు మూడో గండిని పూడ్చడానికి చాలా శ్రమించాల్సి వచ్చింది. విజయవాడ వరద బాధిత ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు పరిస్థితిని వివరించడంతో ఆర్మీని తెప్పించేందుకు నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇలాంటి ఆపరేషన్లలో అనుభవం ఉన్న ఆర్మీ బృందం విజయవాడ వచ్చింది. బుడమేరులో గండి పూడ్చే ప్రయత్నాల్లో పాల్గొంది. అయితే ఆర్మీ అధికారులకు అది కొరుకుడుపడలేదు. కొన్ని సలహాలు ఇచ్చి వారు వెళ్లిపోయారు. అయితే బుడమేరు గట్టు మీదనే ఉంటూ.. మంత్రి నిమ్మల రామానాయుడు .. ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఓ వైపు ఆగని వర్షం.. తరచూ పెరిగే వరదతో.. యుద్ధం చేస్తూ.. గండి పూడ్చేపనులు కొనసాగించారు. కొన్ని ప్రైవేటు సంస్థల వాహనాలతో.. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులు విస్తృత ప్రయత్నాలు చేశారు. చంద్రబాబునాయుడు చెప్పినట్లుగా యుద్ధమే చేశారు. ఫలితంగా చివరికి గండి పూడ్చగలిగారు. వదలను ఆపారు. అయితే అంతటితో వదిలేస్తే.. మళ్లీ గండి పడే ప్రమాదం ఉందని.. మరింత ఎత్తుగా కట్టను బలోపేతం చేసే వరకూ పనులు కొనసాగిస్తూనే ఉన్నారు. అధికారులు, మంత్రి రామానాయుడు చేసిన ప్రయత్నాలను ఏలూరు పర్యటనలో చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆర్మీ కూడా వల్ల కాలేదని చెబితే.. మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులే యుద్ధం చేశారని అన్నారు. సీఎం చంద్రబాబు మాటలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. మంత్రి నిమ్మల రామానాయుడు.. అధికారులు చేసిన కృషిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. అత్యంత ప్రమాదకరంగా మారిన బుడమేరకు మరోసారి వరదలు రాకుండా చేసేందుకు రీటైనింగ్ వాల్ కూడా కట్టే ఆలోచన చేస్తామని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. చంద్రబాబునాయుడు వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. పది రోజుల పాటు విజయవాడ కలెక్టరేట్ లోనే మకాం వేసి... బస్సులోనే విశ్రాంతి తీసుకుని.. సహాయ చర్యలను పరిశీలించారు. విజయవాడ సాధారణ స్థితికి చేరుకున్న తర్వాతనే ఆయన ఉండవల్లి నివాసానికి వెళ్లారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన ఏబీఏపీ సభ్యులు

- ఖమ్మం జిల్లాలో వర్షాలతో నిరాశ్రయులైన వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ
- ఆపదలో ఉన్నవారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని సభ్యుల విజ్ఞప్తి

**జయభేరి, సెప్టెంబర్ 11:**

ఆపదలో ఉన్నవారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షుడు కే. అయ్యప్ప దాస్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలోని తిరుమలాపాలెం మండలం రాకాసితండా వాసులు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న ఏబీఏపి సభ్యులు హన్మకొండ, మేడ్చల్ జిల్లా సభ్యుల సహకారంతో వరద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో తమ వంతు సహకారం అందించారు. మొత్తం 80 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, వస్త్రాలు, టవల్స్, దుప్పట్లు అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల వల్ల ఎంతో మంది నిరాశ్రులయ్యారని, కనీసం తినడానికి కూడా భోజనం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్రావు, సహాయ కార్యదర్శి సిరిసేటి రాజేశ్ గౌడ్,



రాష్ట్ర అధ్యక్షుడు పుల్లంరాజు, ఉపాధ్యక్షుడు నల్ల గురువయ్య, సహాయ కార్యదర్శి దుశెట్టి భాస్కర్, జోనల్ కార్యదర్శి నాగేశ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వెంకగాళ్ళ సాయిలు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బయన సంతోష్, తోర్రి మల్లేశ్, నీరుడి బాలరాజు, అజయ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ఎలక్ట్రానిక్ సెక్టార్‌లో దూసుకుపోతోన్న భారత్

దేశంలో దాదాపు 60 లక్షల మంది యువతకు ఉద్యోగాలు లభిస్తాయని ప్రధాని చెప్పారు. సెమీకండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలతో బాసటగా నిలుస్తున్నదని చెప్పారు. భారత్ అనుసరిస్తున్న విధానాలతో భారత్‌లో లక్షన్నర కోట్లకు పైగా విలువైన పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్ రంగ మార్కెట్ 150 బిలియన్ డాలర్లకు పైగా ఉందని, దీన్ని మరింత పెంచాలనేది తమ లక్ష్యమని ప్రధాని వివరించారు. ఈ దశాబ్దం చివరికి మన ఎలక్ట్రానిక్ రంగం 500 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదగాలనే లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. దీంతో భారత యువత కోసం ఈ రంగం నుంచి ఏకంగా దాదాపు 60 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. నైపుణ్యాలు సంతరించుకుంటే పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు మన యువతకు పుష్కలంగా లభిస్తాయని మోదీ వివరించారు.

## మరో 20 సీట్లు వచ్చిఉంటే...

మీద 240 స్థానాలే దక్కాయని వ్యాఖ్యానించారు. తమకు మరో 20 సీట్లు వచ్చిఉంటే ఈ కాషాయ నేతలంతా జైల్లో మగ్గేవారని, వారికి అదే సరైన ప్రదేశమని ఖర్గే పేర్కొన్నారు. మరోవైపు మణిపూర్ మళ్లీ భగ్గుమంటున్నా మోదీ సర్కార్ చోద్యం చూస్తోందని కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనటే అన్నారు. 16 నెలలుగా మణిపూర్‌లో అల్లర్లు చెలరేగుతున్నాయని, గత 10 రోజుల్లో మణిపూర్‌లో జరిగిన హింసలో 12 మంది మరణించారని చెప్పారు. మణిపూర్‌లో మాజీ సీఎం ఇంటిపై రాకెట్లతో దాడి చేశారని, గవర్నర్ ఇంటిపై రాళ్లు రువ్వుతున్నారని, ఇంత జరుగుతున్నా దేశ ప్రధానికి మణిపూర్ వెళ్లే తీరిక లేదని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ అమెరికా, బ్రిటన్, గ్రీస్, రష్యా, ఉక్రెయిన్ వంటి దేశాలకు వెళుతున్నా మణిపూర్‌కు మాత్రం వెళ్లలేదని దుయ్యబట్టారు. ఓ రాష్ట్రంలో అలజడి రేగుతుంటే ప్రజాస్వామ్య దేశంలో ఏ ప్రధాని అయినా ఇలా చూస్తూ ఉంటారా అని ఆమె ప్రశ్నించారు.

## సెప్టెంబర్ 25 వరకు జైలే..



వరకు పొడిగించారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ సుప్రీంకోర్టులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు అనుకూలంగా వాదనలు వినిపించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఆరోపించిన కుంభకోణంలో అక్రమ సొమ్ముతో ఆమ్ ఆద్మీ పార్టీ లబ్ధి పొందిందని సీబీఐ ఆరోపించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ED అరెస్టు చేసింది. దీని తరువాత, జూలైలో, ఈ ఆరోపించిన కుంభకోణంలో సిఎం కేజ్రీవాల్ అవినీతికి పాల్పడ్డారని సిబిఐ ఆరోపించింది. కాగా, మనీలాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేసిన సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు జులై 12న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే సీబీఐ అరెస్టు కేసులో ఆయన ఇంకా జైలులోనే ఉండాల్సి ఉంటుంది. అంతకుముందు ఆగస్టు 27న, ఆపై సెప్టెంబర్ 3న సీఎం అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని సెప్టెంబర్ 11 వరకు పొడిగించారు. ఇప్పుడు మళ్లీ అతను సెప్టెంబర్ 25 వరకు కస్టడీలో ఉండాల్సి ఉంటుంది.


## గంజాయిపై ఉక్కు పాదం

ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారు. వ్యసనాలకు బానిసలైన కొంతమంది... డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలి. మీ అందరిని చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోంది. ఇది ఉద్యోగ బాధ్యత కాదు.. ఇది భావోద్వేగం. తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది. ఏ సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉండేది పోలీసులే. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపుతాం.. డ్రగ్స్ పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టాలని అన్నారు.

## పేకాట ఆడుతున్న పలువురి అరెస్టు..

- నగదు, సెల్ ఫోన్లు, వాహనాలు స్వాధీనం

**జయభేరి, సెప్టెంబర్ 11:**




గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు మెరుపు దాడులు చేసి 13 మందితో పాటు రూ.4 లక్షల 30 వేల నగదు, సెల్ ఫోన్ లు, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.

మేడ్చల్, జీడిమెట్ల ప్రాంతానికి చెందిన 13 మంది వినాయక నిమజ్జనాల కోసం శామీర్ పేట చెరువు వద్దకు వచ్చారు. నిమజ్జనం పూర్తి చేసుకున్న తర్వాత వీరిలో ఒకరి జన్మదిన వేడుకల్లో భాగంగా మూడుచింతలపల్లి మండలం ఉషార్ పల్లి గ్రామ పరిధిలో ఒక ఫామ్ హౌస్ ను తీసుకున్నారు. జన్మదిన వేడుకల పేరుతో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో ఎస్వోటీ, శామీర్ పేట పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 13 మందితో పాటు రూ.4 లక్షల 30 వేలు, 13 సెల్ ఫోన్లు, 4 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిద్దాం మహేశ్వరం శ్రీధరా చారి

**జయభేరి, దేవరకొండ :**



గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా, ఆయురారోగ్యంగా ఉండాలని దేవరకొండ మున్సిపల్ కౌన్సిలర్ మూడవత్ జయ ప్రకాష్ మరియు మహేశ్వరం శ్రీధరా చారి తెలిపారు. బుధవారం పట్టణంలోని అయ్యప్ప నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడి వద్ద మహా యజ్ఞం ఘనంగా నిర్వహించారు. 800 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మంగారి పురోహితులు పూర్ణచారి వారి బృందం కలిసి మహా యజ్ఞాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణనాథుడికి ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించి నవరాత్రులు పూర్తయ్యే వరకు సాయంత్రం వేళల్లో మహిళలు చిన్నారులు యువకులచే ఎంతో భక్తి శ్రద్ధలతో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భజన కీర్తనలు నిర్వహిస్తామన్నారు.

కార్యక్రమం ప్రారంభించినా తొలి పూజ అందుకునే ఇలవేల్పు గణనాథుడు. సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా సకల గణాలకు అధిపతిగా గణపతి పురాణ కాలం నుంచి పూజలు అందుకుంటున్నారని అన్నారు. వినాయకుడు అంటే విశిష్ట నాయకుడు సకల విఘ్నాలను హరించేవాడు విఘ్నేశ్వరుడు అని అన్నారు. విజయాలు ప్రసాదించే దైవం విఘ్నేశ్వరుడు. మనలో ఉన్న పాపాలు తొలగిపోతే మంచి బుద్ధి కలుగుతుందని, గణపతి ఆరాధన ద్వారా మంచి బుద్ధి కలిగి, మనిషి ప్రయాణం మోక్షం దిశగా సాగుతుందని, గణపతి అనుగ్రహం కూడా తోడైతే మోక్షం లభిస్తుందని అన్నారు. ఈ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో కౌన్సిలర్ జెపి, శాశ్వత విగ్రహ దాత మహేశ్వరం శ్రీధరాచారి, చెన్నకేశవ గౌడ్, కొండల్ రెడ్డి, ఉడుత సలేశ్వర్, కమిటీ సభ్యులు ఎనిమల రమేష్, ఉడుత మహేష్, రమావత్ వంశీ నాయక్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విఘ్నేశ్వరుని పూజలు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 5వ రోజు విగ్నేశ్వరుని పూజలు ఆలయ కమిటీ వారు వైభవంగా నిర్వహించినారు. 51 మంది దంపతులు గరిక మాలలు తీసుకుని వచ్చి విగ్నేశ్వరునికి మాలలు సమర్పించినారు. గరిక మాలలు తీసుకొచ్చిన దంపతులను మూడు బహుమతులు డ్రా తీసి గెలుపొందిన సభ్యులకు బెల్దే శ్రీనివాసులు వారికి బహుమతులు అందజేసినారు. పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ మరియు వారి శిష్య బృందం చే కన్నుల పండగ నిర్వహించినారు. పూజలో దాచేపల్లి రమేష్, సముద్రాల చంద్రశేఖర్, బిల్లూరి ధనరాజ్, గౌరు రాఘవేందర్ దంపతులు పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గుడి అధ్యక్షులు చీదల్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆర్యవైశ్య సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## మినీ థియేటర్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, కాప్రా :**

డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన Binge Pro మినీ థియేటర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వహకులు బబ్బీ, చందన్ శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి HB Colony డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ BRS పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరం

- కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ గోకుల్ నగర్ లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఏర్పాటు చేసిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బెల్ట్ లు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరం అని చిన్నతనంలోనే కరాటే మీద దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి HB Colony డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, BRS పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన



**జయభేరి, సెప్టెంబర్ 11:**

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ పరిధి లోని బాలాజీ నగర్ లో గల పాఠశాలలో పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎన్ హెచ్ కే పి మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ డిపిఎం సాగర్ హాజరయ్యారు. అనంతరం బాలింతలు, గర్భవతులకు, ఎస్ఎం సి సభ్యులకు పోషకాహారం, దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నారులకు సక్రమంగా విలువలతో కూడిన పోషకాహారం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ డీపీఎం సాగర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎంవో లావణ్య, వైఎంఎస్ రెహానా, కీర్తి, భవానీ, శైలజ, బిందు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యం

- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**జయభేరి, సెప్టెంబర్ 11:**

అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది .ఈ సంఘటన మేడ్చల్ జిల్లా జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో చోటుచేసుకుంది. లాల్ గడి మలక్ పేట్ గ్రామానికి చెందిన మారి నరసింహ (24) రోజువారి కూలీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మంగళవారం ఇంట్లో నుండి పనికని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలలో వెతికారు . అయితే గ్రామంలోని కుడి చెరువు వద్ద అజిత్ బావిలో వ్యక్తి మృతదేహం ఉన్నట్లు గుర్తించిన స్థానికులు నరసింహ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వెంటనే బావి వద్దకు వచ్చి చూడగా చెప్పులు, ప్యాంటు కనిపించడంతో బావిలో పరిశీలించగా నడుముకు తాడు కట్టి నీట మునిగి ఉన్నాడు. అప్పపటి వరకు రింగ్ అయిన సెల్ ఫోన్ తర్వాత స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో వెంటనే జీనోమ్ వ్యాలీ పోలీసులకు సమాచారం అందించారు. సమాచరం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బావిలో నుంచి వెలికితీశారు. అయితే నర్సింహ మృతిపై కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జీనోమ్ వ్యాలీ సీఐ యాదయ్య వెల్లడించారు. కాగా అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభ్యమైన ఘటనలో పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు విచా



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన డిసిహెచ్ మాతృ నాయక్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని బుధవారం డిసిహెచ్ మాతృనాయక్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలువార్డులలో స్వయంగా పర్యవేక్షించి పరిశీలించారు. నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని, ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు తెలిపారు.మారు మూలైన దేవరకొండ గిరిజన ప్రాంతంలో మత్తు డాక్టర్ లేక ఇబ్బంది పడుతున్న విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అతి త్వరలో నిత్యం ఎల్లవేళలా మత్తు డాక్టర్లు ఉండేటట్లు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఎవరికైనా ఎలాంటి సమస్యలు తలెత్తిన వారు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఇన్చార్జి సూపర్డెంట్ మంగ్త నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వినాయక నిమజ్జనం..

- జై వినాయక ! జై జై వినాయక !!



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ మహా గణపతి శోభ యాత్రను దేవస్థానం అధ్యక్షులు వనం జగదీశ్వర్ ప్రారంభించారు. ముందుగా దేవస్థానంలో శ్రీ మహాగణపతి పూజ, మూలవిరాట్ స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ నిత్య పూజలు అందుకున్న దేవస్థానంలో మహాగణపతి లడ్డు వేలం పాట మాకం చంద్రమౌళి , కలశం వేలం పాట గుర్రం విజయలక్ష్మి నిరంజన్, పగిడిమర్రి సతీష్ చంద్ర దక్కించుకున్నారని తెలిపారు. అనంతరం భక్తులు భజనలు, కోలాటం, బతుకమ్మ, ఆటపాటల ద్వారా రంగ రంగ వైభవంగా శోభయాత్ర వేడుక కార్యక్రమంలో నిర్వహించారని,కొండభీమనపల్లి కట్టకొమ్ము తండ చెరువులో శ్రీ మహా గణపతి మహారాజుని నిమజ్జనం చేసి అనంతరం భక్తులందరూ స్వామి వారి దివ్య మంగళ ఆశీస్సులతో తిరుగు పయనమయ్యామని తెలిపారు .ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు సిరిపోతు శ్రీరాములు, చిలువేరు చంద్రమౌళి,సిరందాసు కృష్ణయ్య, చేరుపల్లి ఎల్లయ్య, మన్న మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.



వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ సాయి హిల్స్ అశోషియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడి ఐదవ రోజు పూజ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరిహరిశంకర్ రెడ్డి గారు* పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకోని ,అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారి పూజ కార్యక్రమంలో అధ్యక్షకార్యదర్శులు,ఉత్సవ కమిటీ చైర్మన్,కార్యవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు,పెద్దలు మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, మేడిపల్లి**

## ముఖ్యమంత్రిని కలిసిన పీర్జాదిగూడ మేయర్



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మేయర్ అమర్ సింగ్ కోరారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మేయర్ అమర్ సింగ్ కలిశారు. మేయర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమర్ సింగ్ ముఖ్యమంత్రిని మొదటిసారి కలిశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు, ఎస్ఎన్‌డీపీ పనుల కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# గురువులే.. ప్రపంచానికి మార్గదర్శకులు

- మనం -మన బడి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- కేవీఎస్ హరీష్ బాబు జూనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్




**జయభేరి, దేవరకొండ :**

ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, గురువులను గౌరవించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, గురువులే ప్రత్యక్ష దైవమని, మనం ఏమిచ్చినా గురువుల రుణం తీర్చుకోలేమని దేవరకొండ జూనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కేవీఎస్ హరీష్ బాబు అన్నారు. మంగళవారం సాయంత్రం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో మనం మన బడి ఫౌండేషన్ (జడ్పీహెచ్ఎస్ పడమటిపల్లి పూర్వ విద్యార్థుల మరియు పూర్వ, ప్రస్తుత ఉపాధ్యాయుల సమూహం) ఆధ్వర్యంలో గురుపూజోత్సవం 2024 సందర్భంగా ఉత్తమ ప్రధానోపాధ్యాయుల సన్మానం వేడుక ఘనంగా జరిగింది. ఈ సన్మాన వేడుకల్లో ఎంఈవో మాత్రు నాయక్,తో పాటు ప్రధానోపాధ్యాయులు రెబక,పెద్దన్న, మంజుల,వెంకటేశ్వర్లు, చీన్య,గోవర్ధన్, సాగర్ నాయక్, సువర్ణ,విష్ణు మూర్తి, రమాదేవి,రఘుపతి, సావిత్రి లకు...... జడ్జి చేతుల మీదుగా శాలువాలతో, మేమంటోలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ కే వీ ఎస్ హరీష్‌బాబు మాట్లాడుతూ మనం మనబడి ఫౌండేషన్ ఫౌండర్ మరియు అధ్యక్షులు వెంకట్ సరేపల్లి, జనరల్ సెక్రటరీ కె ఎల్లయ్య గౌడ్, కోశాధికారి నల్లమాద నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు కొప్పుల సురేందర్ రెడ్డి కొప్పుల చంద్రశేఖర్ రెడ్డి, అడపాల మాధవరెడ్డి, ఆధ్వర్యంలో ఈ మహోత్తర కార్యక్రమం నిర్వహించడం, ఈ కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా పిలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.సమాజ పరివర్తనలలో విద్య అగ్రభాగాణాన ఉంటుందని, అలాంటి విద్యను బోధించే ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు .ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దేశంలో అత్యున్నత పదవిని అలంకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కూడా ఉపాధ్యాయ వృత్తి ద్వారా రాష్ట్రపతి పదవీ వరకు ఎదిగారని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యత కలిగినదని,మేమందరం ఉపాధ్యాయ వృత్తిని పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మనం మనబడి ఫౌండేషన్ జాయింట్ కోశాధికారి మన్న శివకుమార్, జాయింట్ సెక్రెటరీ పున్న విజయలక్ష్మి, సంకెపల్లి నరేష్, చీఫ్ అడ్వైజర్ పల్లా దేవేందర్ రెడ్డి, కిన్నెర యాదయ్య, అడ్వకేట్ రాజశేఖర్, పోతురాజు లింగయ్య, ఎగ్జిక్యూటివ్ నెంబర్ బొడ్డుపల్లి శ్రీనయ్య, నరేష్ రెడ్డి (మయూరి బైక్ పాయింట్) మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 4090కి పెరిగిన మెడికల్ సీట్లు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 11:**





తెలంగాణలో మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మెదక్, యాదాద్రి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తు చేసిన 4 మెడికల్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. కాలేజీలకు అనుమతిపై తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ఆరోగ్య శాఖ లేఖ పంపించింది. మంజూరైన నాలుగు కాలేజీలలో ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, తెలంగాణలో మరో 200 మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే గద్వాల్, నారాయణపేట్, ములుగు, నర్సంపేట్ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్‌అనుమతి రావడం తెలిసిందే. కేంద్రం తాజా నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 8 కాలేజీల్లో కలిపి 400 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. కొత్త సీట్లతో కలుసుకుని తెలంగాణలో ప్రభుత్వ కాలేజీల్లోని మొత్తం సీట్ల సంఖ్య 4090 కానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది మొత్తం 8 కాలేజీలకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసింది. జూన్‌లో ఈ కాలేజీల పరిశీలనకు వచ్చిన నేషనల్ మెడికల్ కమిషన్ అధికారులు, ఇక్కడ అవసరమైన సౌకర్యాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. టీచింగ్ స్టాఫ్, సౌకర్యాలు లేకుండా తాము అనుమతులు ఇవ్వలేమని ఎన్ఎంసీ స్పష్టం చేసింది. సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. కొత్త కాలేజీల మంజూరు కోసం చేయాల్సిన ఏర్పాట్లకు అవసరమైన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది. గతంలో నేషనల్ మెడికల్ కమిషన్ చూపించి లోపాలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం ఫస్ట్ అప్పీల్‌కు వెళ్లింది. ఆ అప్పీల్ కారణంగా గద్వాల్, నారాయణపేట్, ములుగు, నర్సంపేట్ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ పర్మిషన్ ఇచ్చింది. మిగిలిన 4 కాలేజీలకు పర్మిషన్ మాత్రం రాలేదు. దాంతో మిగతా 4 కాలేజీలకు అనుమతులపై తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఎప్పటికప్పుడూ మానిటర్ చేశారు. మహేశ్వరం, కుత్బుల్లాపూర్, యాదాద్రి, మెదక్ మెడికల్ కాలేజీలకు స్టాఫ్‌ను నియమించారు. ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్‌ఫర్లలో తొలుత ఆ నాలుగు మెడికల్ కాలేజీల్లోని ఖాళీలను నింపి, ఆ తర్వాతే మిగిలిన కాలేజీల్లోకి సిబ్బందిని బదిలీ చేసింది ప్రభుత్వం. ప్రొఫెసర్ల కొరతను అధిగమించేందుకు అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు ఇచ్చారు. మెడికల్ కాలేజీతో పాటు అక్కడి హాస్పిటల్‌లో ఉండాల్సిన లాబోరేటరీ, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఇలా ఎన్ఎంసీ లేవనెత్తిన అన్ని లోపాలను సవరించి కేంద్ర ఆరోగ్యశాఖకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు సెకండ్ అప్పీల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ఆదేశాలతో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, ఇతర ఆఫీసర్లు, డాక్టర్ల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఆరోగ్యశాఖ, ఎన్ఎంసీ అధికారులను కలిశారు. కాలేజీల ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ఇంకేమైనా అవసరం ఉంటే అవి కూడా సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలోనే మొత్తం అన్ని కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయించింది. లెటర్ ఆఫ్ పర్మిషన్ జారీచేయాలని ఎన్ఎంసీని ఆదేశించింది.కొత్తగా మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీల ఏర్పాటు కోసం సకాలంలో అవసరమైన నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, అడిషనల్ డీఎంఈ, ఇతర ఉన్నతాధికారులను మంత్రి దామోదర అభినందించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను డెవలప్ చేసి, ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# కలకలం రేపుతున్న షిండే వ్యాఖ్యలు

**జయభేరి, శ్రీనగర్, సెప్టెంబర్ 11:**

సుశీల్ కుమార్ షిండే ప్రకటన తర్వాత అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు కాశ్మీర్ మారిందని సుశీల్ కుమార్ షిండే అంగీకరించారా, కాశ్మీర్ ఇప్పుడు సురక్షితంగా ఉందని షిండే అంగీకరించారా, 370ని తొలగించడాన్ని కాంగ్రెస్ నాయకుడు సైగలలో ప్రశంసించారా, కాశ్మీర్‌పై మోదీ ప్రభుత్వ విధానాన్ని షిండే ఆమోదించారా, లోయ బాగుందని షిండే అభివర్ణించారా? కాంగ్రెస్ ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు ఉద్రిక్త పరిస్థితి ఆగిపోయిందా? అన్నదీ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.జమ్మూ కశ్మీర్‌లో టూరిజం జోరుగా సాగుతోంది. శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో ఒకప్పుడు పాకిస్థాన్, ఐఎస్ఐఎస్ జెండాలు కనిపించేవి. కానీ ప్రస్తుతం త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతోంది. భూతల స్వర్గంగా భావించే కాశ్మీర్ అందాలను నిర్భయంగా ఆస్వాదిస్తున్నారు. అయితే, ఒకప్పుడు లాల్ చౌక్ అంటే భయపడే వాళ్ళమని మాజీ కేంద్ర హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. యూపీఏ ప్రభుత్వ హయాంలో హోంమంత్రిగా ఉన్న సుశీల్ కుమార్ షిండే స్వయంగా ఈ విషయాన్ని ఒప్పుకుంటున్నారు. శ్రీనగర్‌కు వెళ్లి మరీ పబ్లిసిటీ తెచ్చుకున్న ఆయన నిజానికి కాశ్మీరీలు నలిగిపోయారన్నారు. సుశీల్ కుమార్ షిండే రచించిన 'ఐదు దశాబ్దాల రాజకీయం' పుస్తకాన్ని విడుదల చేసిన సందర్భంగా ఆయన ఈ విషయం చెప్పారుషిండే సంచలన వ్యాఖ్యలు చేసిన సందర్భంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రెండుసార్లు ఎంపీగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, ప్రముఖ విద్యావేత్త



విజయ్‌ధర్ వంటి రాజకీయ ప్రముఖులు కూడా ఉండటం విశేషం. విద్యావేత్త విజయ్‌ధర్ సుశీల్ షిండేకు అత్యంత సన్నిహితుడు.ఇంతకుముందు హోంమంత్రిగా ఉన్నప్పుడు, విజయ్ ధర్ వద్దకు వెళ్లి సలహా అడిగేవాడిని, అయితే అక్కడా ఇక్కడా తిరుగొద్దు అని సలహా ఇచ్చాడన్నారు. ఎలాంటి భయం లేకుండా వెళ్లే హోం మినిస్టర్ ఉన్నారని జనాల్లో నమ్మకం కుదిరింది. కానీ ఎవరికి చెప్పుకోలేని భయం లోలోపల ఉండేది" అని మాజీ హోంమంత్రి సుశీల్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. షిండే ఇలా చెప్పడంతో వేదిక ఒక్కసారిగా నవ్వులతో మారుమోగింది. దీంతో కాంగ్రెస్ నేత 'నిజమే.. కానీ మిమ్మల్ని నవ్వించడానికే అన్నాను కానీ ఓ మాజీ పోలీసు ఇలా అనలేదు' అని అన్నారు. షిండే కేంద్ర హోం మంత్రిగా ఉన్నప్పుడు శ్రీనగర్‌లోని పాఠశాలను సందర్శించారు. ఆ స్కూల్ హెడ్ కూడా విజయ్ ధరే.యూపీఏ ప్రభుత్వ హయాంలో జమ్మూ కాశ్మీర్‌లో భయాందోళనలు నెలకొని ఉన్నాయని షిండే చేసిన వ్యాఖ్యలతో ఒక్కసారిగా రాజకీయ దుమారం రేగింది. భారతీయ జనతా పార్టీ ఆర్టికల్ 370 రద్దుతోనే అది సాధ్యమైందంటూ చెప్పుకొచ్చింది. లోయ పరిస్థితి ఎలా ఉందోషిండే ప్రకటన రుజువు అని పేర్కొంది. దీని కారణంగా పర్యాటకులు జమ్మూ, కాశ్మీర్ చుట్టూ ఎటువంటి భయం లేకుండా తిరుగుతున్నారని పేర్కొంది. షిండే మాటలను కాంగ్రెస్ పట్టించుకోవాలని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, వేర్పాటువాదం వెన్ను విరిగిపోయింది. ఎర్రకోట నుండి లాల్ చౌక్ వరకు త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుంది. తీవ్రవాదం, రాళ్ల దాడి పరిస్థితులు మారిపోయాయి. బుల్లెట్లు కాల్చే చోట క్రికెట్ జరుగుతుందని ఆయన అన్నారుఇదిలావుంటే, ఆర్టికల్ 370 రద్దు తర్వాత, కాశ్మీర్‌లో రాళ్లదాడి నుండి ఉగ్రవాదుల నిర్మూలన వరకు చర్యలు తీసుకున్నారు. 2015 నుండి 2019 వరకు 5,063 రాళ్లదాడి సంఘటనలు నమోదయ్యాయి. అయితే 2019, 2023 మధ్య 434 సంఘటనలు మాత్రమే నమోదయ్యాయి. అదే సమయంలో, 2015, 2019 మధ్య 740 మంది ఉగ్రవాదులు మరణించగా, 20192023 మధ్య 675 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. భద్రతా సిబ్బంది ప్రాణనష్టం గురించి మాట్లాడితే, 2015, 2019 మధ్య 379 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. 2019, 2023 వరకు 146 మంది సైనికులు మాత్రమే అమరులయ్యారు. మోదీ హయాంలో కాశ్మీర్ లోయ పూర్తిగా కోలుకుని సాధారణ స్థితికి చేరుకుంటోందని భారతీయ జనతా పార్టీ నేతలు చెబుతున్న మాట.



## వేములవాడ సమస్య తీరినట్టేనా

**జయభేరి, కరీంనగర్, సెప్టెంబర్ 11:**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తుల కష్టాలకు మోక్షం లభించనుంది. ఏళ్లనాటి కల త్వరలోనే నెరవేరనుంది. రాజన్నను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అటు ఆలయంలోనూ.. ఇటు ఆలయం బయట పరిసరాల్లోనూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్న విషయం అందరికీ తెలిసిందే. ఆలయం లోపల సరైన నిర్వాహణ లేకపోవటమో.. లేక సరైన ఏర్పాటు చేయకపోవటమో కానీ.. మొత్తానికి రాజన్న దర్శనానికి వెళ్లే భక్తులకు మాత్రం క్యూలైన్లలో తిప్పలు తప్పటం లేదన్నది.. అందరికీ తెలిసిన కఠోర వాస్తవం. మరోవైపు.. దర్శనం చేసుకుని బయట సరదాగా షాపింగ్ చేద్దామనో.. లేదా పోచమ్మ గుడికో, భీముని ఆలయానికో.. లేదా గదులకో, బస్టాండుకో వెళ్దామంటే కూడా ఆ ఇరుకైన రోడ్డులో, రద్దీలో నడవాలంటేనే నరకం కనిపిస్తుంది. ఇక వాహనదారులకైతే చుక్కలు కనిపించాల్సిందే. ఎప్పుడెప్పుడు ఆ రోడ్ల విస్తరణ చేస్తారా.. ఈ కష్టాలు ఎప్పుడు తీరుతాయా అని భక్తులతో పాటు స్థానికులు కూడా ఏళ్లుగా ఎదురుచూస్తుండగా.. ఇన్నాళ్లకు శుభవార్త వినిపించింది. ఇక ట్రాఫిక్ కష్టాలు దూరం కావటంతో పాటు మెరుగైన వసతులు కూడా అందుబాటులోకి రానున్నాయి. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి గుడి వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును 80 ఫీట్ల వెడల్పు చేసే పనులకు సర్కారు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే.. భూసేకరణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయింది. రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం నుంచి భూ సేకరణ నిమిత్తం ప్రకటన విడుదలైంది. దీంతో.. రోడ్డు విస్తరణ పనులకు మొదటి అడుగు పడింది.అయితే.. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం రేవంత్ సర్కార్ ఇప్పటికే 50 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కాగా.. ప్రస్తుతం రోడ్డు వెడల్పు పనులకు కూడా ముందడుగు పడటంతో.. స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మరోవైపు.. వేములవాడ ఆలయంలో తిరుపతి తరహాలో భక్తులకు వేగంగా దర్శనం కల్పించేందుకు బ్రేక్ దర్శనాన్ని కూడా అమలులోకి తీసుకువచ్చారు. అంతేకాకుండా.. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో కోడెల సంరక్షణకు మూడు షెడ్లు నిర్మించారు. దాంతో పాటు గోశాలలో సీసీ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణానికి కూడా పనులు మొదలుపెట్టారు.ఇదిలా ఉంటే.. తిరుమల తరహాలోనే వేములవాడలో కూడా భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. కాగా.. నిత్యాన్నదాన సత్రం కోసం.. ఆలయం సమీపంలోని శివార్చన స్టేజి దగ్గర సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు.

## గణేష్ లడ్డూ చోరీ

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీ లో సాయి సదన్ అపార్ట్మెంట్ లో గణేష్ లడ్డూ చోరీకి గురైంది. బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు అపార్ట్మెంట్ లోకి చొరబడి లడ్డు చోరీ చేశారు. లడ్డు చోరీకి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలు నమోదయ్యాయి.




# అమెరికా నేపథ్య కథ

వి.ఎన్ ఆదిత్య దర్శకత్వంలో కేథరీన్ ట్రెసా కీలకపాత్రలో ఓ థ్రిల్లర్ చిత్రం రూపొందనుంది. డాక్టర్ మీనాక్షి ఈ చిత్రానికి నిర్మాత. మంగళవారం కేథరిన్ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాక్షలు తెలుపుతూ మేకర్స్ ప్రత్యేక పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ప్రేక్షకులకు నచ్చే అంశాలతో, స్ట్రాంగ్ కంటెంట్‌తో ఈ సినిమా ఉంటుందని, ఈ సినిమా ద్వారా ఎంతోమంది దేశ, విదేశాలకు చెందిన కొత్త నటీనటులను పరిచయం చేస్తున్నామని, తెలుగు, తమిళ, కన్నడ నటీనటులతోపాటు అమెరికన్, స్పానిష్ పీపుల్, ఆఫ్రికన్స్, యూరోపియన్స్, ఏషియన్స్ చెందిన ఆర్టిస్టులు కూడా ఇందులో నటిస్తారని వీఎన్ ఆదిత్య తెలిపారు. యూఎస్‌లోని డల్లాస్‌లో చిత్రీకరణ జరుపుకునే ఈ సినిమా పూర్తి వివరాలు త్వరలో ప్రకటిస్తామని ఆయన అన్నారు. ఈ చిత్రానికి రచన: పద్మావతి మల్లాది, సమర్పణ: ఏయు అండ్ ఐ, నిర్మాణం: ఓ.ఎం.జి.ప్రొడక్షన్స్.





# 'స్వయంభూ'లో వీరనారి

బీమ్లానాయక్, బింబిసార, సార్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మలయాళీ భామ సంయుక్త మీనన్. ప్రస్తుతం ఆమె తెలుగులో వరుస చిత్రాలతో బిజీగా ఉంది. నేడు సంయుక్త మీనన్ జన్మదినం. ఈ సందర్భంగా ఆమె తాజా చిత్రం 'స్వయంభూ' నుంచి ఫస్ట్‌లుక్‌ను విడుద చేశారు. నిఖిల్ కథానాయకుడిగా భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పీరియాడిక్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నది. ఇందులో నిఖిల్ వారియర్ పాత్రలో కనిపించనున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సంయుక్తమీనన్ విల్లంబులు సంధిస్తూ పోరాటయోధురాలిగా కనిపిస్తున్నది. కథాగమనంలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, యాక్షన్ ఘట్టాలు హైలైట్‌గా నిలుస్తాయని చిత్ర బృందం పేర్కొంది. ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇదిలావుండగా బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రంలో కూడా సంయుక్తమీనన్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. 400 ఏండ్ల నాటి గుడి నేపథ్య కథాంశమిది. ఈ సినిమాలో సమీర పాత్రలో సంయుక్త మీనన్ ఫస్ట్‌లుక్‌ను బుధవారం విడుదల చేశారు. ఇందులో ఈ భామ ఆధునిక భావాలు కలిగిన యువతిగా కనిపిస్తుందని మేకర్స్ తెలిపారు.

# హిట్ కాంబో రిపీట్!

అగ్ర హీరో బాలకృష్ణ వరుస విజయాలతో జోరు మీదున్నారు. అఖండ, వీరసింహా రెడ్డి, భగవంత్ కేసరి చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్‌ను సొంతం చేసుకున్నారాయన. ఇదే ఉత్సాహంతో వరుస చిత్రాలకు ఓకే చేస్తున్నారు. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఆయన ఓ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. బాలకృష్ణ 109వ చిత్రమిది. షూటింగ్ దశలో ఉంది. వచ్చే ఏడాది జనవరిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమా అనంతరం బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ' సీక్వెల్‌లో నటించనున్నారు బాలకృష్ణ. ప్రస్తుతం 'అఖండ2'కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ పూర్తయినట్లు తెలిసింది. త్వరలో షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం. ఇలోగా బాలకృష్ణ మరో చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని తెలిసింది. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందించిన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ ఓ చిత్రానికి ఓకే చెప్పినట్లు తెలిసింది. అగ్ర నిర్మాణ సంస్థ తెరకెక్కించనున్న ఈ సినిమా వచ్చే ఏడాది వేసవిలో పట్టాలెక్కనుందని ఫిల్మ్‌నగర్ సమాచారం.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com